రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

**బొంరాస్‌పేట్, నవంబర్ 14ప్రభాతవార్త** ప్రభుత్వ మద్దతు ధరతో కొనసాగున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి పరిశీలించారు. గురువారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఏర్పుమళ్ళ గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాలను ఆయన సంద ర్శించారు. అలాగే నాందార్‌పూర్ గ్రామంలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సస్యరక్షణ మెలుకువలను వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏఈఓలు శైలజ, స్వాతిలతో పాటు రైతులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీ కొట్టిన బస్సు

### భార్య మృతి.. భర్తకు తీవ్ర గాయాలు

**చేవెళ్ళ, నవంబర్ 14, ప్రభాతవార్త** బైక్‌ను వెనుకనుండి బస్ ఢీ కోట్టిన ప్రమాదంలో భార్య మంజూల మృతి చేందగా, భర్త అశోక్‌కు తీవ్రగాయలైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టెషన్ పరిధిలో జరిగింది. చేవెళ్ల ఎస్ఐ సంతోష్‌రెడ్డి కథనం ప్రకారం శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చేందిన మొంగివాగు మంజూల, మొండివాగు అశోక్‌లు నక్కలపల్లి గ్రామంలో బుదవారం రాత్రి నిద్ర చేసి గురువారం ఉదయం కొత్తపల్లికి వెళ్తుండగా మార్గమద్యలో గల చేవెళ్ల మండల కేంద్రంలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాల ముందు తమ మైక్‌ను అశోక్ యూటర్న్ తీసుకుంటుండగా వెనుకాల నుండి వస్తు షాబాద్‌కు వెళ్తున్న ఆలీమ్ టూరిస్ట్ బస్ బలంగా ఢీ కోట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నుజ్జు నుజ్జు కాగా, మంజూలపై బస్ చక్రాలు వెల్లడంతో అమె అక్కడిక్కడే మృతి చేందింది. తీవ్ర గాయాల పాలైన అశోక్‌ను నగరంలోని కాంటినెంటల్ అసుపత్రికి తరలించారు. కెసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌రెడ్డి తెలిపారు.

# వీధి కుక్కల బెడద తప్పేదెప్పుడో..?

- బలవుతున్న మూగజీవాలు
- భయపడుతున్న ప్రజలు
- చర్యలు చేపట్టాలని వేడుకోలు
- పట్టించుకోని అధికారులు




**మాడ్గుల, నవంబర్ 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా, పెద్దా అని తేడా లేకుండా అందరి పైన దాడి చేస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. గతంలో ఆయా కుక్కలను బంధించి అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువులపై కుక్కలు దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారు జామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాలపాలవుతున్నారు. మండలంలో దాదాపుగా ప్రతి గ్రామంలో సుమారు 200 నుంచి 300 వరకు కుక్కలు ఉన్నట్లు సమాచారం.

### మూగజీవాలపై దాడి

మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల దాడిలో పలువురికి చెందిన ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు మృత్యువాత పడ్డ సంఘటనలు సైతం ఉన్నాయి. గతంలో మండలంలో పలు గేదెలు, ఆవులపై కుక్కలు దాడి చేశాయి. సంబంధిత గేదెలు వికృత చేష్టలకు పాల్పడుతూ దారిన వెళ్లే జనం పైన దాడులు చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. కుక్కలు దాడి చేయడం వల్ల పదుల సంఖ్యలో మూగ జీవాలు మృత్యువాత పడుతున్నట్లు అంచనా ఉంది.

### బయపడుతున్న జనం

కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. పలు గ్రామాల్లో వీధి దీపాలు సైతం సరిగా లేకపోవడంతో కుక్కలు గుంపులు, గుంపులుగా సేద తీరుతున్నారు. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వారిపై కుక్కలు దాడికి పాల్పడుతుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

### యాంటి రేబిస్ టీకాలు అందుబాటులో..

మండలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో యాంటీ రేబిస్ టీకాలు అందు బాటులో ఉన్నాయి. కుక్క కరిచిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాల్సి ఉంటుంది. మూఢ నమ్మకాల వైపు వెళ్లవద్దని వైద్యులు సూచిస్తున్నారు.

### ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు..

మండల కేంద్రంలో గతంలో గొర్రెలు, లేగ దూడలు పై దాడి చేయడంతో పదుల సంఖ్యలో గొర్రెలు, దూడలు మృతి చెందాయి. మరికొన్ని గాయాల పాలయ్యాయి. ఇటీవల కలకొండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపరిచాయి. అనంతరం ఆయన మృత్యువాత పడ్డాడు.

### గ్రామాల్లో వీధి కుక్కలను గుర్తించాం

**వెటర్నరీ డాక్టర్ శ్రీఖరరెడ్డి**

కుక్కల కుటుంబ నియంత్రణ వేగవంతం చేయడం నియోజకవర్గానికి కేంద్ర ఏర్పాటు చేసి కుక్కలని అక్కడకి తరలించి కుటుంబ నియంత్రణ చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుంది. గ్రామాల్లో ఇప్పటికీ వీధికి కులం గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపాం. కుక్క కాటు ప్రమాదాలని యంత్రణ చర్యలు చేపట్టడం, ఇలాంటి కార్యక్రమాలు గ్రామస్థాయిలో కేవలం కుక్కలు కరిచిన ప్రమాదం నుండి బయటపడడం కోసం రేబిస్ చికిత్సకు టీకాలు ఉన్నాయని ఆయన అన్నారు.



విజేతలైన విద్యార్థినులకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

## గెలుపు బాధ్యతను పెంచుతుంది

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ముగిసిన పదవ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 :** గెలుపు బాధ్యతను పెంచితే.. ఓటమి గుణపాఠం నేర్పుతుందని, గెలిచినపుడు బాధ్యతగా.. ఓడినపుడు గెలుపుకోసం తిరిగి ప్రయత్నించడమే క్రీడాకారుడి లక్షణమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం, కమ్మదనం ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరుగుతున్న పదవ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ క్రీడల ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురుకుల ప్రిన్సిపల్ విద్యుల్లత సారథ్యంలో జరిగిన ఈ క్రీడల్లో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలువగా వారికి బహుమతులు అందజేసి అభినందించారు. ముగింపు సభలో ఎమ్మెల్యే శంకర్ ప్రసంగిస్తూ ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు కన్నుల పండువగా జరిగిన క్రీడల్లో విద్యార్థులు తమ ప్రతిభను, నైపుణ్యాన్ని ప్రదర్శించి సత్తా చాటుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మొత్తం 13 పాఠశాలల, కళాశాలల విద్యార్థినులు ఈ క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. గెలుపోటములు సహజమని, ఓడిన వారు మళ్లీ గెలిచేందుకు లక్ష్యం ఏర్పర్చుకోవాలని సూచించారు. క్రీడలు జీవత ఆశయానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. దేహదారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగిన ఈ క్రీడలకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్స్ ఎంతో కృషి చేశారని అన్నారు.

## ఫోన్లు, సోషల్ మీడియాకు బానిసలు కావొద్దు

### విద్యార్థులకు ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి సూచన



మాట్లాడుతున్న ట్రైన్ కలెక్టర్ ఉమాహారతి

**ధారూరు, నవంబర్ 14, ప్రభాతవార్త :** విద్యార్థులు ఎవరికి ఫోన్లు సోషల్ మీడియాకు బానిస కావద్దని వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎన్జీవో ఆర్గనైజర్ పవిత్రతో కలిసి సందర్శించారు. యంగ్ ఓరియోటలర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆమె అనుభవలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ట్రైన్ కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యా ర్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యానికి అనుగుణంగా ఇప్పటి ఎండే మార్గాలను అన్వే షిస్తూ ప్రచారం చేరుకునేంతవరకు విశ్రమించకూడ కష్టపడాలని తెలిపారు. కష్టపడాలని సూచించడం జరి గింది. విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసుకుంటూ సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి అవస రమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి కారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు భవాని, శ్రీదేవి, సిఆర్పి రాజశేఖర్ అంజయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చదువును అశ్రద్ధ చేయొద్దు

### అందరు బాగా చదువుకోవాలి : కలెక్టర్





విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** బాగా చదువుకుంటే మంచి బవిష్యతు ఉంటుందని, చదువును అశ్రద చేయకుండా అందరు బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం పట్టణంలోని సంగం లక్ష్మి బాయి గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం వేడు కలకు జిల్లాకలెక్టర్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. గురుకుల విద్యార్థినిలు బ్యాండ్ మార్చ్ ఫాస్ట్ ద్వార స్వాగతం పలికారు. పరిగి బాలసదనం విద్యార్థినిలచే ఏర్పాటు చేసిన ృత్య ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు చాచా నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవం జరుపుకోవడం సంతోషమన్నారు. బాగా చదవాలి, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తాను మీలాగే కష్టపడి చదివి ఈ స్థాయిలో ఉన్నానని, ప్రతి ఒక్కరూ చక్కగా చదివి విద్యలో ముందంజలో ఉండాలన్నారు. విద్యార్థులకు చదివే ఆయుధమని ప్రతి విద్యార్థి చదువులో రాణించాలన్నారు. బాల్యం నుండే చదువులో రాణించాలని, చదువు పట్ల నిరక్ష్యం వహించకుండా బాగా చదువుకుంటే భవిష్యత్ లో మీ కాళ్ళపై మీరు నిలబడగల్గుతారని అన్నారు. పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు పట్టణంలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలను సందర్శించారు. జాతీ య బాలల దినోత్సవం సందర్భంగా చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. చిత్రలేఖనం పోటీలో ఉత్వామ ప్రతిభ కనబరిచిన వారికీ బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ లక్ష్యాలను అదిగమించేందుకు ఉన్నతంగా విద్యను అభ్యసించాలని కలెక్టర్ సూచించారు. డిగ్రీ కళాశాలలో నీటి సౌకర్యం కల్పనతో పాటు మరుగుదొడ్ల మరమ్మతులకు అయ్యే ఖర్చుల వివరాలను సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, ప్రిన్సిపాల్ వేణు గోపాల్ రెడ్డి, కాంతారావు, శ్రీకాంత్, బాలికలు పాల్గొన్నారు.

## రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు

### కొత్తూర్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :**
కొత్తూర్ మున్సిపాలిటీలో రోడ్ల నిర్మాణానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. గురువారం కొత్తూర్ మున్సిపాలిటీలో రూ.50కోట్లతో బీటీ రోడ్లకు శ్రీకారం చుట్టారు. హెచ్ఆర్‌డీఎస్ ద్వారా నిధులతో కొత్తూర్ నుండి కుమ్మరిగూడ వరకు 2.6కిలో మీటర్ల వరకు రూ.32కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం కొత్తూర్ వై జంక్షన్ నుండి వినాయక స్టీల్ కంపెనీ ఎన్‌హెచ్=44 వరకు 1.5కిలో మీటర్ల వరకు రూ.18కోట్లతో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... .ప్రజల సౌకర్యాల కోసం రోడ్ల నిర్మాణం ఎంతో ముఖ్యమన్నారు. ఈ ప్రాజెక్ట్ కొత్తూర్ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి మున్సిపాలిటిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించేందుకు ముందుకువచ్చారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు. ఉత్తమ విద్యనందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావలన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ ఎంపీపీ వేణుగోపాల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తయ్య, జగన్, శ్రీనునాయక్, కౌన్సిలర్ కమ్మరి జనార్దన్, శ్రీను, చిల్కమర్రి నర్సింలు, నవీన్‌చారి, సురేందర్, గోవిందనాయక్, మేస్త్రి జగన్, పాశం మల్లేష్, పెంటయ్యయాదవ్, మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులపై దాడులు చేస్తే ఊరుకోం

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్



నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

**వికారాబాద్ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త:** అధికారుల పై దాడులు చేస్తే ఊరుకునేది లేదని, దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎం.శివకుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో జిల్లా కలెక్టర్ పై దాడికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపాలని రాష్ట్ర జేఏసి చైర్మన్ మారం. జగదీశ్వర్, టిఎన్జీఓఎస్ రాష్ట్ర పిలుపు మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఏం.శివకుమార్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ పై దాడికి నిరసన గా 4 రోజులుగా ఉద్యోగులందరూ మధ్యాహ్న సమయంలో నిరసనలు తెలుపుతున్నారన్నారు. దాడికి పాల్పడిన వారిని అందరినీ గుర్తించి వెంటనే అరెస్టు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, రాష్ట్ర పోలీస్ అధికారులకు, జిల్లా పోలీసు యంత్రంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతునామని అన్నారు. జిల్లా కలెక్టర్ మంచి మనసుతో దాడి జరగలేదని చెప్పారని, ఇతర శక్తులు దాడికి పాల్పడ్డారని, అంత మన రైతులే అని చెప్పారన్నారు. మునుముందు దాడులు జరగకుండా కఠిన చట్టాలను అమలు చేయాలని సూచించారు. దాడులు చేస్తే మన యూనియన్ నుంచి తప్పక ఖండిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అజ్మత్ పాషా, జిల్లా కోశాధికారి రమేష్, జాయింట్ సెక్రటరీ హీరలాల్, తాలూకా ప్రెసిడెంట్ మల్లేశం, పరిగి తాలూకా ప్రెసిడెంట్ వెంకటేష్, క్లాస్ ఫోర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, పెన్షనర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తదితర జిల్లా కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

### ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్



చిన్నారులకు గులాబీలు ఇచ్చి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని లక్ష్మీనర్సింహ్మా కాలనీలో ఇంజమూరి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నెహ్రూ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిన్నారులకు గులాబాలతో పాటు పుస్తకాలు, పెన్నులు, స్వీటు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాన మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు జవహర్ లాల్ నెహ్రూకు బాలలు అంటే ఎంతో ప్రేమ అని తెలిపారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. నేటి బాలబాలికలే భావి భారత పౌరులని విశ్వసించి ప్రజా ప్రభుత్వం విద్యారంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టిందని, విద్యా సంస్కరణలో భాగంగా నిపుణులతో కూడిన విద్యాకమిషన్ ఏర్పాటు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, కొత్త నియామకాల వంటి వాటిని విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించాలన్న సంకల్పంలో భాగంగానే చేపట్టారని వివరించారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఏకీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి విశ్వం, నేతలు అగ్గనూరి బస్వం, శ్రీనివాస్ యాదవ్, రఘు నాయక్, ఇబ్రహీం, ఇంజమూరి గోపాల్, షంషేర్, ఆర్.ఎన్. రాజు, మదన్‌మోహన్ రెడ్డి, జాంగారి రవి, మురళీ కృష్ణ, పెంటయ్య, అశోక్, భద్రం, శేఖర్, శివ, సత్తయ్య, మాధవులు, వెంకటేష్, సురేందర్, బాబా దాబా వెంకట్ రెడ్డి, మధుసూదన్, డిస్కో శ్రీను, మున్నా, లింగారెడ్డిగూడ అశోక్, సుంకు అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయంలో నెహ్రూకు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

## సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలి

### జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్



మాట్లాడుతున్న వడ్డేపల్లి రాంచందర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 14 ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ కులాల వారికి సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలని జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం సమావేశం మందిరంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌లతో కలిసి జిల్లా అధికారులు పోలీసు అధికారులతో షెడ్యూల్డ్ కులాలలకు వివిధ పథకాల అమలు తీరుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ... షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఫోస్టుమెట్రిక్ స్కాలర్షిఫ్ ఏ మేరకు అందుతున్నాయని, అదేవిధంగా ఎస్సీ జూనియర్ అద్వకేట్లకు ప్రోత్సాహకాలు అందుతున్నాయో తెలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఎస్సీ కాలనీలలో రోడ్ల నిర్మాణాలకు ఎంజిఎన్ఆర్ స్కీం ద్వారా ఎన్ని నిధులు విడుదలైనాయి విడుదలైన నిధుల ద్వారా ఎన్ని కాలనీలలో రోడ్ల నిర్మాణాలు చేపట్టిన వివరాలను సంబంధిత అధికారులను కమిషన్ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. చిన్న మధ్య తరగతి పరిశ్రమలలో ఎస్సీ కులాల వారికి సబ్సిడీలు యూనిట్ల వివరాలను తెలుపమని అందుకు సంబంధించిన నివేధికను అందజేయాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. ఎస్సీ కులాలకు ఇచ్చిన భూముల పరిరక్షణలో రెవెన్యూ శాఖ దృష్టి పెట్టాలని పోలీస్ శాఖ వారు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాలు వారిపట్ల ఎవరైనా కేసులు నమోదు చేస్తే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ...షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని, ఎక్కడ ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు చేపడుతామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ జాతీయ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, మహేశ్వరం డిసిపి సునీత, ఎల్బీనగర్ డిసిపి జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**వికారాబాద్,నవంబరు14, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మర్పల్లిలో ఖాళీగా ఉన్న ఉర్దూ పోస్ట్‌లో గెస్ట్ ఫాకల్టీ నియామకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్.శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్దు సబ్జెక్టులో 50 శాతం మార్కులతో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం, అనంతగిరి రోడ్డు లోగల బాలుర జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో గల కార్యాలయంలో కార్యాలయం పని దినాలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అందచేయాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 19 చివరి తేది అని తెలిపారు. అభ్యర్థి ఎంపిక పోస్టుగ్రాడ్యుయేషన్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా జరుగుతుందని పేర్కొన్నారు.

### డిప్యూటీ తహసీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**పరిగి రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త:** చౌడాపూర్ మండల పరిధిలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన డిప్యూటీ తహసీల్దార్ వెంకటేష్ చారి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ వెంకటేష్ చారిని సన్మానించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహసిల్దార్ వెంకటేష్‌చారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభులు,గ్రామకమిటీ అధ్యక్షుడు యాదయ్య, మండలవర్కింగ్ ప్రెసిడెంట్‌సలీం,మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షు లురాము, నిల్యానాయక్, నరేష్,వినయ్,మణికంఠ, సాయి,రాజుశరత్, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల కలలు సాకారం కావాలి



బాలల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**బొంరాస్‌పేట్,నవంబరు, 14ప్రభాతవార్త:** ప్రతి చిన్నారి కల సాకారం కావాలని రెయిన్ బోపాఠశాల కరస్పాండెంట్ పి, రాఘవేందర్ యాదవ్ అన్నారు. గురువారం తిలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ పుట్టన రోజు పురస్కరించుకొని మండల కేంద్రంలోని రెయిన్ బోపాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చచిన్నారులు రేపటి నవతరంగా ఎదిగి దేశాన్ని ముందుకు తీసుకెళ్ళాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమద్, పార్వతి, యాదమ్మ, స్వరూప,శ్రీవాణి,జ్యోతి,నవనీత,శ్రీలత,అపర్ణ,సన,నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా దుద్యాల మండల కేంద్రంలోని నేతాజీ విద్యా నికేతన్‌పాఠశాలలో బాలలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటలు,పాటలతో,సాంస్కృతిక కార్యక్రమాలతోఅలరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్వర్.రఘు,శ్వేత,జయశ్రీ,పద్మ,సాగరిక పాల్గొన్నారు.

## నెహ్రూ జయంతి..నేతల నివాళి



నెహ్రూకు నివాళులు అర్పిస్తున్న మహేశ్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, నవంబరు14, ప్రభాతవార్త:** దేశానికి జవహర్‌లాల్ నెహ్రూ అందించిన సేవలు చిరస్మరణీయమని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లో గురువారం గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ ఆధ్వర్యంలో దేశ తొలిప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్‌నెహ్రూ 135వ జయంతిని నిర్వహించారు. మహేశ్‌గౌడ్ విచ్చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణాలోజవహర్‌నెహ్రూ నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు పునాది వేసి నిర్మాణానికి కృషి చేయడంతో లక్షల ఎకరాల పంటలకు సాగునీరు, త్రాగునీరు లభిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు నానవత్ రూప్‌సింగ్‌నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశగౌడ్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మా, నానవత్ సురేశ్‌నాయక్, నాయకులు వేముల గోవర్ధన్‌గౌడ్, తాటికొండ మల్లేశగౌడ్, బత్తుల రాజేశ్, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిఆర్‌డిఓ

**దోమ,నవంబరు 14 ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి దాన్యంను రైతులకు ఎలాంటి ఇబ్బందులులేకుండా కొనుగోలు చేయాలని వికారాబాద్ జిల్లా గ్రామీణ అబివృద్ధి అదికారి శ్రీనివాస్ అన్నారు.గురువారం నాడు దోమ మండల పరిదిలోని మోత్కూర్ గ్రామములో ఏర్పాటు చేసిన వరి కొనుగోలుకేంద్రాలను తనిఖీచేశారు. ఈ సందర్భముగ వరి దాన్యం కొనుగోలులో అక్కడఉన్నటువంటి లోపాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.వాటిని సరిచేయడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంబంధితఏపియంకు క్లస్టర్ కోఆర్డినేటర్లకు, విఓఎయస్‌కు, విఓఅధ్యక్షులకు సమావేశము ఏర్పాటు చేసి సలహాలు సూచనలుఇవ్వాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్ బాబు,జిల్లా యూత్ ఆఫీసర్ ఐజయ్య,ఎంపీపీ సోమలింగం,ఏపిఎం సురేష్,ఏపిఓ దస్తయ్య,ఐకెపి ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### చెట్లునరికి వేసిన వారిపై చర్యలు తీసుకోండి

అధ్యక్షులుకార్యదర్శి చందు ముదిరాజ్

**దోమ,నవంబరు14 ప్రభాతవార్త:**మోత్కూర్ గ్రామపంచాయతీలో గల రోడ్డుకు ఇరువైపులలో ఉన్నప్రభుత్వం చేపట్టిన హరితహారంలో ఎన్నో రోజుల నుంచి పెంచినమొక్కలను కొందరు వ్యక్తులుఅక్రమంగా నరికి వేస్తున్నారని ముదిరాజ్ సంఘం పర్గి నియోజక వర్గం కార్యదర్శి చందు ముదిరాజ్ తెలిపారు.మండల పరిదిలోని గొన్నెనాయక్ తండా గ్రామపంచాయతీకి చెందిన గౌరారపు నారాయణ ఈ విధంగా చెట్లను నరకడం జరిగిందని అన్నారు.ఇలా ఎందుకు చెట్లను నరుకుతున్నావని,నీకు ఎవరు చెప్పారని అడిగితే మా అధికారులు చెప్పారని సమాదానం ఇస్తున్నాడని తెలిపారు.ఈ విషయంపై సంబందించి గ్రామపంచాయతీ సెక్రటరీని టిపిని అడగగా మేము చెప్పలేదని అన్నారని తెలిపారు.చెట్లు నరికిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

**బెజ్జంకి, నవంబరు 14, ప్రభాతవార్త :** మండలంలోని మోయతుమ్మెద వాగు ఇసుక అక్రమ రవాణాదారులకు కల్పవృక్షమైందని అనుమతులు లేకున్నా అధికారుల అనమతులు ఉన్నాయని అక్రమ రవాణాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఖజానకు గండి కొడుతున్నారని వెంటనే ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొని సామాన్యులకు అందేలా చూడాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనగండ్ల తిరుపతి గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇసుక అనుమతుల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. అదే ఒక ప్రైవేటు కంపెనీ నిర్మాణానికి రోజుకూ 50 ట్రిప్పుల ఇసుక అనుమతుల పేరుతో అక్రమంగా రవాణా చేస్తున్నారని తెలిపారు.

### నూతన వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, నవంబరు 15 ప్రభాతవార్త:** బిజెపి కార్యవర్గసభ్యులు రామి రెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కర్రె జ్యోతి, సత్యనారాయణ దంపతుల కుమార్తె పూజ వివాహానికి గురువారం బీజేపీ నాయకులు పుస్తెలు, మెట్టెలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, కిష్టపూర్ శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి వడ్ల చంద్రశేఖర్, బూత్ అధ్యక్షుడు ఎంచర్ల శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్,నవంబరు 14, ప్రభాతవార్త:** జిల్లాలో ఈనెల17,18వ తేదీలలో జరగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. గురువారము సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ మీటింగ్‌ద్వార మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్షలు జాగ్రతగా నిర్వహించాలని. చీఫ్ సూపరింటెండెంట్లు ప్రతి సెంటర్ ను విసిట్ చేసి పరీక్ష సెంటర్లో సి సి కెమెరాలు, పర్నిచర్, లైట్స్, టైయిలెట్స్, రన్నింగ్ వాటర్,విద్యుత్ అన్ని సదుపాయాలు చెక్ చేయాలనీ ఆదేశించారు. నవంబర్ 17న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మరుసటి రోజైన 18వ తేదీన మధ్యాహ్నం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు. బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని,మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 గంటల తరువాత ఎవరినీ లోనికి అనుమతించకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈమేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, సజావుగా జరిపించాలని సూచించారు.ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రశ్న పత్రాలు, ఇతరపరీక్షా సామాగ్రిని పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ నుండి ఎగ్జామినేషన్ సెంటర్స్‌కు తరలించాలన్నారు. పరీక్షా కేంద్రం లోనికి ఇతరులు ఎవరిని అనుమతించకూడదని, పరీక్షా సమయం ప్రారంభం నుంచి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుంచి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్ల కూడదని. ఎలాంటి పొరపాట్లు, ఆరోపణలకుతావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వ హించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. దివ్యంగులైన అభ్యర్థులు తమకు బదులుగా ఇతరులచే పరీక్ష రాసేందుకు అనుమతి కోరిన చోట, ఈసారి కొత్తగా అమలులోకి వచ్చిన నిబంధనను అనుసరిస్తూ స్క్రైబ్ లను పరీక్షకు 24 గంటల ముందు దివ్యంగులైన అభ్యర్థులతో పరిచయం చేయించాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేస్తూ, పరీక్ష పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జూమ్ మీటింగ్‌లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, అడిషనల్ ఎస్‌పి రవీందర్ రెడ్డి, పరిశీలకులు మున్సిపల్ కమిషనర్ జాకీర్ హుస్సేన్, సూపరింటెండెంట్ నేహమత్‌హాలి, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో జరిగిన బాలల దినోత్సవ సంబురాలు

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 14,** ప్రభాతవార్త మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బాలల దినోత్సవ సంబరాలు ఘనంగ జరిగాయి. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ సంబరాలను ఘనంగ నిర్వహించారు.

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ బాలబాలికలు చదువుతూనే ఏదైనా సాధించగలుగుతామని, భవిషత్‌లో ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరులని అన్నారు. డిఆర్‌ఓ హరిప్రియ మాట్లాడుతూ బాలబాలికల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో తోడ్పడుతుందన్నారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత మాట్లాడుతూ బాలల దినోత్సవంను ప్రతి ఏటా జరుపుకోవటం జరుగుతుందని, బాలల రక్షణ, సంరక్షణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు.



కలెక్టరేట్‌లో బాలల దినోత్సవ సంబరాలు,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పలువురు అధికారుల దృశ్యం

రాష్ట్ర స్థాయిలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, లేదా 112, బాలల 0నుంచి 18సంవత్సరాలలోపు వారిపై ఎలాంటి అఘాయిత్యాలు అయినా, ఇబ్బందులైనా జరిగినా ఆ ఉచిత టోల్‌ఫ్రీనెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రాజారెడ్డి మాట్లాడుతూ బాల బాలికల రక్షణ వారి సంరక్షణకు ఎల్లపుడు అందుబాటులో ఉంటామని, పిల్లల భద్రత మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి, ఎస్సీవెల్ఫేర్ అధికారి వినోద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రాం మోహన్,కోఆర్డినేటర్‌నాగమణి, సిడిపిఓస్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా సభ్యులు, జిల్లా పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

-బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి

**కుల్కచర్ల, నవంబరు 14, ప్రభాతవార్త :** నేటి బాలలే రేపటి పౌరులు అని, ఉత్తమ పౌరులుగా ఎదగడానికి పాఠశాల ఒక్కటే ఉత్తమ మార్గమని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి ఎస్ఎంసి చైర్మన్ గాదె లక్ష్మి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు పొందుతారని వారు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా బి సింధుజ, ఎంఈఓ గా పి సింధుజ, డీఈవోగా శివాని, డిఇఓ 2 గా మేఘన, కలెక్టర్ గా డి అఖిల, డీఎస్పీగా పీ క్రాంతి, విద్యాశాఖ మంత్రిగా శ్రావణి, ఎస్ఎంసి చైర్మన్గా చంద్రకళ తమ తమ బాధ్యతలను అద్భుతంగా నిర్వర్తించాలని వారు కొనియాడారు. సీనియర్ ఉపాధ్యాయులు చందర్ సంధ్యారెడ్డి భక్తవత్సల్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

-ఎంపీడీవో రామకృష్ణ నాయక్

**కుల్కచర్ల, నవంబరు 14, ప్రభాతవార్త :** ఉమ్మడి కులకచ్చర్ల మండలంలో సమగ్ర సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని వీరంపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే సక్రమంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు సర్వే అధికారులు వచ్చినప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కుల్కచర్ల మండల వ్యాప్తంగా సమగ్ర సర్వే మొత్తం కుటుంబాలు 13038 ఉన్నాయని ఇప్పటివరకు సర్వే చేసిన కుటుంబాలు 3286 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జంబు వెంకటయ్య, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది సర్వే అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

**సిద్దిపేట రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త :** భారతదేశ తొలి ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వ్యరంలో ఘనంగా నిర్వహించారు.నెహ్రూ పార్కు సమీపంలో ఆయన విగ్రహానికి టిపిసిసి నాయకులు దరిపల్లి చంద్రం, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు, నాయకులు సాకి అనంద్, బొమ్మల యాదగిరి, వహీద్‌ఖాన్, లక్ష్మి, మెరుగు రాజు, గయాజుద్దీన్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ నెహ్రూ అడుగుజాడల్లో నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారునెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.

### చిన్నశంకరంపేట మండలంలో...

**చిన్నశంకరంపేట, నవంబర్ 14,ప్రభాతవార్త:** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నశంకరంపేటలో మాజీ సర్పంచి రాజిరెడ్డి పండిట్ నెహ్రూ విగ్రహనికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.అలాగే ఆదర్శ పాఠశాలలో జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీసాయి విద్యాలయం ప్రిన్సిపల్ మల్లీఖార్జున్, జీవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కోహెడ, నవంబరు 14, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీఆదర్శ ఇంగ్లీష్ మీడియంలో పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం గురువా రం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. అనం తరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సి పల్ శైలజ, కరస్పాండెంట్ అంజయ్య పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయం

**చిన్నశంకరంపేట, నవంబరు 14,ప్రభాతవార్త:** రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయమని మడూర్ సొసైటీ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి మడూర్ సహకార సంఘం భవనం ముందు సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ, ఎరువులను విక్రయిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారు లను ఆశ్రయించి అప్పులపాలు కాకుండా రుణాలను అందించి, వారికి ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశమని వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



మరుగుదొడ్లు ప్రారంబిస్తున్న అధికారులు, నాయకులు

**జిల్లెడుచౌదరిగూడ, నవంబరు 14,(ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా అందుతుందని తహసీల్దారు జగదీశ్వర్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్‌లు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముత్తుర్ ఫైనానాన్స్ వారు మూత్రశాల భవణ నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. మూత్రశాలలు, మరుగుదొడ్లను తహసీల్దారు. ఎంపిడిఓలు ప్రారంబించారు. ఈ సందర్భంగా ముత్తూర్ ఫైనాన్స్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాలల దినోత్సవం సంబంర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరుగుదొడ్లు లేకపోవడం వల్లన ఇబ్బందులు పడుతున్నారని ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపిడిఓ మహెష్‌బాబు దృష్టికి తీసుకువెల్లగా ఆయన స్పందించి ముత్తూర్ ఫైనాన్స్ వారికి తెలిసారు. దీనికి వారు స్పందించి మురుగుదొడ్ల నిర్మాణం చేయియించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తూర్ ఫైనాన్స్ జోనల్ మేనెజర్ సంపత్‌కుమార్, లక్ష్మినారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, మాజి సర్పంచ్‌లు బాల్‌రాజు, గోపాల్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎస్సి ఎస్ మండల అధ్యక్షుడు రవి, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు చందునాయక్, అన్వర్, అంజనేయులు, ఎజాజ్‌ఆలీ, ఎల్లేశ్వర్, వేణుగోపాల్, పాల్గొన్నారు.

## శ్రీసాయి కంటి ఆసుపత్రిలో ఉచిత్స ఆపరేషన్లు

శ్రీసాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 :** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీసాయి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ప్రముఖ కంటి వైద్యులు ఏ.సిద్ధార్థ రెడ్డి చేత ఉచిత కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచకోవాలని సూచించారు. దూరపు చూపు సరిగా లేక బస్సు నెంబర్లు కనిపించకపోవడం, టీవీ స్క్రోలింగ్ కనిపించకపోవడం, దగ్గర చూపు తగ్గిన వారికి పేపరుపై అక్షరాలు, సెల్‌ఫోన్ నెంబర్లు కనిపించకపోవడం, సూదిలో దారం ఎక్కించలేకపోవడం, తల, మెడ నొప్పులు రావడం, కళ్లు తిరగడం, కంట్లో నీరు కారడం, ఊసురావడం, కళ్లు దురదపెట్టడం, ఎర్రబడడం, కంప్యూటర్‌పై పనిచేసే వారికి కళ్లు త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు ఉన్నవారికి శ్రీసాయి కంటి ఆసుపత్రిలో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. అడ్వాన్స్ ఫాకో, కాంటాక్ట్ లెన్స్ తదితర ఆపరేషన్లు నిర్వహించబడునని తెలిపారు. 16 సంవత్సరాల నుండి ఎల్లప్పుడు ప్రజాసేవలో శ్రీసాయి కంటి ఆసుపత్రి ప్రజల చెంతనే ఉందని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

### ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

**గుమ్మడిదల, నవంబరు 14 ప్రభాతరవార్త:** మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై అసంపూర్తిగా మిగిలిపోయి ఉన్న పనులు కుల సంఘాల భవనాలు, అలాగే కానుకుంట రోడ్డు నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, జిల్లా నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిలు గురువారం పటాన్‌చెరులోని ఆయన నివాసంలో కలిసి చర్చించడం జరిగిందని వారు తెలిపారు. పలు అంశాల పై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పందిస్తూ గుమ్మడిదల మండలంలో పలు పనుల నిమిత్తం ప్రణాళిక తయారుచేసి కానుకుంట రోడ్డు పనుల కోసం స్థానిక ఎంపీని, మంత్రులను కలిసి సమస్యను వారికి వివరించి ఉన్నతాధికారులను సంప్రదించి త్వరలో పనులను ప్రారంభించి కానుకుంట, ఇతర గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలో పనులు పూర్తి చేస్తామని సానుకూలంగా స్పందించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నశంకరంపేట, నవంబరు 14,ప్రభాతవార్త:** రైతులు దళారును నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్విని యోగం చేసుకోవాలని తహసీల్దార్ మన్నన్ సూచించారు. గురువారం నాడు చిన్నశంకరంపేటలోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు.

### సిద్దప్ప వరకవి ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**కోహెడ, నవంబరు 14, ప్రభాతవార్త :** మండలంలోని గుండారెడ్డిపల్లి సిద్దప్ప వరకవి ఆశ్రమంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు అనంతవరం ఆణిక్య లింగం తెలిపారు. సిద్దప్ప వరకవి విగ్రహం వద్ద పూజలతోపాటు సరస్వతి ఆలయంవద్ద గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి నిజామాబాద్,మెదక్ తదితర ప్రాంతాల నుంచి ఇప్పటికే సిద్దప్ప శిష్యులు అశ్రమానికి చేరుకున్నారని తెలిపారు. శిష్యులచే భజన కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

-డీసీఎం స్వాధీనం..కేసు నమోదు



పోలీసులు పట్టుకున్న ఆవులు, ఎద్దుల వాహన

**ఘట్‌కేసర్,నవంబరు 14, ప్రభాతవార్త:** డీసీఎం అక్రమంగా కభేళాకు తరలిస్తున్న పశువులను పోలీసులు పట్టుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజామున 3:30 గంటలకు ఘట్‌కేసర్ బైపాస్ చౌరస్తాలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా డిసిఎం అనుమానాస్పదంగా వెళ్తుండగా ఆపి చూడగా గోవులు, ఎద్దులు ఉన్నాయి. వరంగల్ జిల్లాలోనిఓసంతలో 73 పశువులను కొనుగోలు చేసిఐషర్‌వాహనం(టిఎస్07 విఎం- 5419) లోతరలిస్తుండగా పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. డీసీఎం యాజమాని ఆదేశాల మేరకు 39 ఆవులు, 34 ఎద్దులను తాళ్లతో కట్టి క్రూరంగా హైదరాబాద్‌లోని కభేళాకు తరలిస్తున్నట్లు డ్రైవర్‌ద్వారా తెలిసింది. వాహనంలో 4 ఆవులు, ఒకఎద్దు కూడా మృత్యువాత పడ్డాయి. పట్టుకున్న గోవులను జియాగూడలోని గోశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఎస్‌ఐ శేఖర్ తెలిపారు.

## సిఎం సహాయనిధితో పేదలకు ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా పేదలకు ఆర్థికసాయం అందుతుందని మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు.ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీ నగర్‌కు చెందిన సాయికుమార్‌కు రూ. 60,000లు,బాలాజీనగర్‌కు చెందిన రాజేందర్‌రెడ్డికి రూ.60,000ల చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఘట్‌కేసర్‌మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో కలిసి ఆయన అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో ఇద్దరు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థికసాయం కోసం సీఎం ఆర్ఎఫ్‌కు ధరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు ఇరువురికి రూ.60 వేల చొప్పున చెక్కులు మంజూరు కాగా వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా అందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మత్స్యశాఖ జిల్లా డైరక్టర్ మెడబోయిన వెంకటేశ్, సహకార సంఘం మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొక్క జంగారెడ్డి, మేడ్చల్ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**కొడంగల్,నవంబర్ 14ప్రభాతవార్త** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.గురువారం కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్ బాలికల ప్రాథమిక పాఠశాలతో పాటు మండల పరిధిలోని హుస్నేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలోవేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో మాజీ ప్రధాని చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం బాలబాలికలకు ఆటపోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్దులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్‌హక్,ఇల్లూరి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కొడంగల్,నవంబరు 14ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని పెద్దనందిగామలో చోటుచేసుకుంది.సంఘటనకు సంబందించి ఎస్సై జీవీ.సత్యనారాయణ కథనం మేరకు..మండల పరిధిలోని పెద్దనంది గామకు చెందిన పల్లెర్ల ఆశప్ప(4) బుధవారం పని నిమిత్తం కొడంగల్‌కు రావడం జరిగింది. అనంతరం తిరిగి గ్రామానికి చేరుకున్న ఆశప్ప నడుచుకుంటూ వెళ్తుండగాఅతి వేగంగా అజాగ్రత్తగా వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టింది.ఈ సంఘటనలో ఆశప్పకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య యశోధ ఫిర్యాదు మేరకు ఆంధ్ర ప్రాంతానికి చెందిన టిప్పర్ డ్రైవర్ అశోక్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెఉలిపారు.

### నేడు వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

**కొల్చారం, నవంబరు 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వీరభద్ర ఆలయంలోని శివలింగానికి కార్తీక మాసం పురస్కరించుకొని నేడు (శుక్ర వారం) ఉదయం నుండి సాయంత్రంవరకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజారి సంగప్ప ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తారు.



## సమగ్ర కుటుంబ సర్వేపై పుకార్లను నమ్మొద్దు : కసిరెడ్డి నారాయణరెడ్డి

**మాడ్గుల, నవంబర్ 14, ప్రభాతవార్త:** సమగ్ర కుటుంబ సర్వేపై పుకార్లను నమ్మొద్దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే పర్యటించారు. పలు గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర సర్వేలో ప్రభుత్వం పొందుపరిచిన అంశాలను జాగ్రత్తగా పూర్తి చేయాలని, ఓపికగా ప్రజల నుంచి సమాచారం సేకరించి ఎవరికీ ఇబ్బంది లేకుండా సర్వే కొనసాగించాలని అధికారులకు సూచించారు. సర్వే వల్ల నష్టం జరుగుతుందని వస్తున్న పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కేవలం అవగాహన లేని వాళ్లు ఈ విధంగా వదంతులు సృష్టిస్తున్నారని అన్నారు. సర్వేలో అధికారులు మీ నుంచి వివరాలను సేకరించేటప్పుడు కేవలం మీరు వెల్లడించిన అంశాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటారని, వేరే ఏ ఇతర విషయాలు మీ అనుమతి లేకుండా నమోదు చేయరని తెలిపారు. ఎన్యుమరేటర్లు సేకరించే సమాచారం అంతా గోప్యంగా ఉంటుందని, నియోజకవర్గ ప్రజలంతా గమనించి సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, నాయకులు గౌరవరం ప్రభాకర్ రెడ్డి, సూదిని శ్రీనివాస్ రెడ్డి, దేవయ్య, మిద్దె రాములు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌశిక ద్వాదశి పూజలు



ఆలయంలో తిరుచ్చి ఉత్సవం

**కొడంగల్, నవంబర్ 14ప్రభాతవార్త**

పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో కౌశిక ద్వాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కౌశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం వేళ్లల్ల సుప్రభాతం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఉగ్ర శ్రీనివాస మూర్తి తిరుచ్చి ఉత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవం అనంతరం ఆస్థాన మండపంలో వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించి కౌశిక పురాణం విశిష్టతను భక్తులు తెలియజేశారు. శ్రీ ఉగ్ర శ్రీనివాస మూర్తి ఉత్సవ మూర్తులు సంవత్సరంలో ఒకరోజు మాత్రమే వారు బయటకు రావడం జరుగుతుందన్నారు. సూర్యోదయానికి ముందే ఉత్సవం నిర్వహించి స్వామివారిని తిరిగి దేవాలయంలోకి తీసుకొని వెళ్లారు. తిరుమలలో జరిగే విధంగా కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించడం విశేషం.

## విద్యార్థులకు బ్యాగులు, స్వెట్టర్ల పంపిణీ

**చిన్నశంకరంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చందాపూర్‌లో గురువారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సానిక్ష ఫౌండేషన్, అహిల్య, లయన్స్‌క్లబ్ సౌజన్యం తో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, మోటివేషన్ స్టిక్కర్లను అందించారు. అలాగే ఖాజాపూర్ తండాలోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు స్వెట్టర్లను అందించారు. కార్యక్రమంలో సానిక్ష ఫౌండేషన్ చైర్మన్ డా.. శివ నాయక్, భాస్కర్, స్వాతి, వెంకటేష్,రాజ్ కుమార్, శ్రీశైలం, విట్టల్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ కలలు సాకారం : శివయ్య

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త :** నెహ్రూ కన్న కలలు విశాల పరపతి సహకార సంఘాల ద్వార సాకారం అవుతున్నాయని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. గురువారం పట్టణంలోని విశాల పరపతి సంఘంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాలను పురస్కరించు కుని సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని నెహ్రూ ప్రతీ గ్రామంలో పంచాయతీ, పాఠశాలలు, బ్యాంకులు ఉండాలని కన్నకలలు సంఘం ద్వారానే నెరవేరుతున్నాయన్నారు. నేటి నుండి 20వ తేదీ వరకు సహకార వారోత్సవాలు జరుగుతాయని, పాలకవర్గంసభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వానికి పట్టింపు లేదని, ఈ విషయంలో ప్రభుత్వం విఫలమయిందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పార్టీ నాయకులతో కలసి సందర్శిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మద్దతు ధరతో పాటు 500ల బోనస్ అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మోసం చేశారన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పర్శరాములు, వీర్యనాయక్,సత్యం నాయక్‌తో పాటు ఉన్నారు.

## పొలానికి సంబంధించిన పట్టా పత్రాలు మిస్సింగ్ యజమాని ఆందోళ

**కొత్తూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:** కుమ్మరిగూడలో 17 గుంటల పొలం పత్రాలు కోల్పోయిన లక్ష్మమ కొత్తూరు పురపాలక పరిధిలోని కుమ్మరిగూడకు చెందిన చిటికెల లక్ష్మమ్మ భర్త చి టికెల బాలయ్య తన పొలానికి సంబంధించిన పట్టా పేపర్లు మిస్ అయ్యా యి. బాధితురాలు చిటికెల లక్ష్మమ్మ మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం తనకు సంబంధించిన 17 గుంటల పొలం సర్వే నెంబర్ 560/అ1 తన బావగారు దగ్గర మేము 17 గంటల పొలాన్ని కొనుగోలు చేశాము. మాది గతంలో పూరి గుడిసె ఇల్లు ఉండేది. అది తొలగించి చిన్న పాటు ఇల్లు కట్టుకున్నాము, ఇల్లు నిర్మాణ సమయంలో మేము కొనుగోలు చేసిన పొలానికి సంబంధించిన దస్తావేజులు రికార్డ్ నెంబర్ 16482/ 2006 గల పేపర్లు మిస్ అయ్యాయి. పేపర్లు ఎవరికైనా దొరికినట్లైతే నాకు అందజేయగలరని ఆమె విన్నవించుకుంటుంది. తన కుమారుడు శ్రీనివాస్ ఫోన్ నెంబర్ 9059137366 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని ఆమె వేడుకుంటుంది.

## నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో మాస్టర్ ట్రస్ట్ లిస్టింగ్

మాస్టర్ ట్రస్ట్ లిమిటెడ్ ఇది బ్రోకింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫారమ్. ఈ కంపెనీ దేశంలోని ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజ్ ఆఫ్‌ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ)లో తన ఈక్విటీ స్టింగ్ చేసింది. ఈ షేర్లు ట్రేడింగ్ 2024 నవంబర్ 12న ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాస్టర్ ట్రస్ట్ గ్రూప్ హోల్‌టైమ్ డైరెక్టర్ ప్రమోటర్‌సీఏ జషన్ ఆరోరా మాట్లాడుతూ ఇది మాస్టర్ ట్రస్ట్ లిమిటెడ్ ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు.

# మేధావుల మౌనం సమాజానికి నష్టం



అడ్వకేట్ కరీంకు టీడీపీ సభ్యత్వాన్ని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని

### టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

### తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసిన 'అడ్వకేట్ కరీం'

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 :** మేధావుల మౌనం సమాజానికి నష్టం చేకూర్చుతుందని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో ప్రముఖ న్యాయవాది కరీం టీడీపీ సభ్యత్వ నమోదు సందర్భంగా మాట్లాడారు. నేటి రాజకీయాలు సుధీర్ఘంగా కొనసాగించకుండా చాలా మంది నాయకులు పార్టీలను వీడడం అత్యంత బాధాకరమని అన్నారు. అడ్వకేట్ కరీం లాంటి మేధావులు సుధీర్ఘంగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతుండడం ఎంతో విశేషమని కొనియాడారు. ఒక పార్టీని నమ్మి సభ్యత్వాన్ని ఇస్తే ఆ పార్టీకి ఎలాంటి మచ్చ లేకుండా కార్యకర్త చూసుకున్నప్పుడు అదే పార్టీ సదరు వ్యక్తికి సమాజంలో గౌరవం ఇస్తుందని అన్నారు. ఎన్టీఆర్ లాంటి మహానుభావుడు స్థాపించిన తెలుగుదేశం పార్టీ దేశ స్థాయిలో తన రాజకీయ అస్తాన్ని సుస్థిరం చేసిందంటే దానికి వారి ఆలోచనలు, ప్రణాళికలే కారణమని కొనియాడారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా సమాజమే దేవాలయమని భావించి రాజకీయాలు చేసిన ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా గతంలో రాజకీయాలు చేసి తెలుగువారి సత్తాను చాటిన మహానుభావుడని అన్నారు. ఆయన బాటలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగుతున్నారని అన్నారు. అడ్వకేట్ కరీం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ హైటెక్ సిటీని నిర్మించి ఆదర్శంగా నిలిచారని, మరోసారి అధికారంలోకి రావడంతో తెలుగు ప్రజల కీర్తిని దేశం నలువైపులా చాటటడం ఖాయమని అన్నారు. ఒక విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడని, ఆయన అధినేతగా ఉన్న తెలుగుదేశం పార్టీలో నిరంతరం కొనసాగడం సంతృప్తిని ఇస్తుందని అన్నారు. తెలంగాలో పార్టీ కేడర్ కొంత బలహీనంగా ఉన్నప్పటికీ మొన్న ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తర్వాత తెలంగాణలో పార్టీ మళ్లీ పుంజుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు ఆన్‌లైన్ యాప్ ద్వారా అడ్వకేట్ కరీంకు సభ్యత్వాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## ముగిసిన 10వ జోనల్ లెవెల్ క్రీడలు

### విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

**షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** ఫరూక్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గురుకుల పాఠశాలలో గత నాలుగు రోజులుగా కొనసాగు తున్న 10వ జోనల్ లెవెల్ క్రీడలు గురువారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గత నాలుగు రోజులుగా కొనసాగిన క్రీడలు ముగింపు సందర్భంగా పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నృత్యప్రదర్శన, విన్యాసాలు నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యాతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. గత నాలుగు రోజులుగా కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం క్రీడాకారులకు అన్ని వసతు లు కల్పించి క్రీడలను చక్కగా నిర్వర్తించారని ఆయన కొనియాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా తీసుకొని భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాచా నెహ్రూ జన్మదిన వేడుకలు



**కేశంపేట నవంబర్ 14 ప్రభాతవార్త** భారతదేశ తొలి ప్రధాని స్వతంత్ర సమరయోధుడు ప్రాచుర్యం పొందిన రచయిత పండితులు చిత్రకారుడు భారత రాజకీయాల్లో శక్తివంతమైన నెహ్రూ గాంధీ కుటుంబానికి ఈయనే మూల పురుషుడని భారత స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర వ్యవహరించి స్వతంత్రం వచ్చిన తరువాత భారత దేశ మొట్టమొదటి ప్రధానమంత్రిగా పనిచేశారని భారతదేశ నిర్మాణానికి కృషిచేసి దేశ ఆర్థిక రంగ పురోగతికి ఆయన ఎన్నో సేవలు అందించారని పేదల పట్ల చిన్న పిల్లల పట్ల ఎంతో ప్రేమను చూపించే ఆయన పుట్టిన రోజు వేడుకలను చిల్డ్రన్స్ డే వేడుకలుగా జరుపుకుంటారని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి రమేష్ అనసూయమ్మ రాములు పర్వతాలు నరసింహనాయుడు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు : టింగారి జాంగిర్




**కేశంపేట నవంబర్ 14 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని లే మామిడి గ్రామంలో గురువారం నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్క ృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సాంస్క ృతిక కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా గ్రామ విద్యా కమిటీ మాజీ చైర్మన్ టింగారి జాంగిర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి చిన్నారుల పట్ల ప్రేమానురాగంగా ఉండేవారని ఆయన జన్మదినని బాలల దినోత్సవం గా జరుపుకుంటారని ప్రేమతో చిన్నారులు చాచా నెహ్రూ అని పిలిచేవారని నాడు చిన్నారుల భవిష్యత్తు ఎంతో గొప్పగా ఉండాలని ఉద్దేశంతో చిన్నారుల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత జవహర్లాల్ కి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి ఉపాధ్యాయురాలు పూజ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ హైస్కూల్‌ల్లో..

**కొడంగల్ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** బాలల దినోత్సవం పురస్కరించుకొని స్కూల్లో విద్యార్థులకు ఉపన్యాస, క్విజ్, డ్రాయింగ్, వ్యాస్యరచన, ఆటపోటీలు. ఘనంగా నిర్వహించారు. ఇట్టి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ మేనేజ్మెంట్ బహుమతులు అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ డి వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ , వైస్ ప్రిన్సిపల్ సంతోష ,ఉపాధ్యాయ బృందం శకుంతల. నాగేంద్రమ్మ , సునీత, నాజియా సన్న , మేరజ్ , అరుణ జ్యోతి, సంగీత , అరుణ, ప్రభాకర్,అత్తిఇక్, సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 71 అఖిల భారత సహకార వారోత్సవాలు

**కోహెడ, నవంబరు 14, ప్రభాతవార్త :** 71వ అఖిల భారత సహకార వారో త్స వాల సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోహెడ కార్యా లయంలో గురువారం అధ్యక్షుడు పెర్యాల దేవేందర్‌రావు సహకార జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారి బాలరాజు, పాలకవర్గ సభ్యులు మ్యాకల సురేందర్‌రెడ్డి, నీరటి దేవయ్య, పబ్బతి సుగుణమ్మ, జేరిపోతుల మణెమ్మ, గొంటి లక్ష్మయ్య, కొత్తూరు మనోహర్‌రెడ్డి, సీఈవో ముంజ మల్లికార్జున్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో హెల్త్ కోర్సులకు దరఖాస్తు 20వ తేదీ వరకు పొడిగింపు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్,నవంబర్ 14, ప్రభాతవార్త:** జిల్లాలో హెల్త్ కోర్సులకు దరకాస్తు చేసుకునే అవకాశం ఈ నెల 20వ తేది వరకు పొడిగించడం జరిగిందని ప్యార మెడికల్ బోర్డు నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో డిఎల్ఎంటి 30 సీట్లకు గాను 25 దరకా స్తులు వచ్చాయ ని, డిడిఐఎల్‌వై 30 సీట్లకు గాను 5 దరకాస్తులు వచ్చాయని తెలిపారు. రెండు సవత్సరాల డిప్లొమా కోర్సుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత రిజర్వేషన్ రూల్స్ పాటిస్తారని, ట్యూషన్ ఫీజు రూ.6 వేలు సంవత్సరానికి చెల్లించిన రుసు మును ఇపాస్ ద్వార తిరిగి చెల్లించడం జరుగుతుందని అయన తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**కొడంగల్ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** లాయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు. కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి లో లాయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డా. నెహ్రు ,ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు దాదాపు 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వాళ్ళను గుర్తించి లయన్ కాందూరి రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి మహబూబ్ నగర్ పంపించారు. ఆపరేషన్ అనంతరం తిరిగి వాళ్ళు శనివారము కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి చేరుకుంటారు, వాళ్ళు వచ్చిన తర్వాత వాళ్ళకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఇవ్వనున్నారు, ఈ కార్యక్రమంలో లాయన్స్ క్లబ్ మెంబర్స్, మున్నీర్,వడ్డే భీమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**కొడంగల్ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో చోటు చేసుకుంది. కొడంగల్ ఎస్ఐ జీవి.సత్యనారా యణ తెలిపిన వివరాల మేరకు... మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామానికి చెందిన పల్లెర్ల ఆశప్ప (40) బుధ వారం పని నిమిత్తం కొడంగల్‌కు వచ్చాడు. తిరిగి గ్రామానికి చేరుకున్న ఆశప్ప నడు చుకుంటూ వెళ్తుండగా అతి వేగంగా, అజాగ్రతగా వెళ్తున్న టిప్పర్ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆశప్ప కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్క డే మృతి చెందాడు. మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు ఆంధ్ర ప్రాంతానికి చెందిన టిప్పర్ డ్రైవర్ అశోక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## విద్యావాలంటరీకి ప్రతి నెల 3000వేలు జీతం అందజేస్తాం

**తలకొండపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :** విద్యా వాలంటరీకి ఈ విద్యా సంవత్సరానికి గాను 3000 రూపాయలు ప్రతి నెల చొప్పున ఇస్తానని ఆమనగల్ సాయిరాం మెడికల్ షాప్ యజమాని పాపిశెట్టి రాము గారు చెప్పడం జరిగింది గట్టుఇప్పలపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటరీ కి ఈ విద్యా సంవత్సరానికి గాను 3000 రూపాయలు ప్రతి నెల చొప్పున ఇస్తానని ఆమనగల్ సాయిరాం మెడికల్ షాప్ యజమాని పాపిశెట్టి రాము గారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీట రఘు గారు మరియు మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య గారు స్కూల్ ప్రధానోపాధ్యాయులు గారు మండల కృష్ణయ్య, శరత్చంద్ర శ్రీనివాసులు, రాధాకృష్ణ, నరేష్, స్కూలు ఉపాధ్యాయులు రాము గారిని సన్మానించడం జరిగింది.

## తల్లీకొడుకుల దారుణ హత్య

### -నడిరోడ్డుపై పట్టపగలే హత్య చేసిన నాగరాజు

**గుమ్మడిదల, నవంబర్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొంతపల్లి గ్రామం వీరభద్రనగర్ కాలనీలో కొన్ని సంవత్సరాలుగా స్థిరపడ్డ నాగరాజు పక్క ఇంట్లో ఉంటున్న సరోజినిదేవి(50), కుమారుడు అనిల్(30)లను నడి రోడ్డుపై పొడిచి చంపిన ఘటన కాలనీవాసులలో కలకలం రేపింది. స్థానికుల కథనం మేరకు ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవ కారణంగా వ్యక్తిగత కక్ష పెంచుకొని పట్టపగలు మోటర్ సైకిల్‌పై వెళ్తున్న తల్లి, కొడుకులను అదే కాలనీలో వారిని హంతకుడు నాగరాజు అడ్డుకొని కత్తితో విచక్షణా రహితంగా పొడిచి హతమార్చాడు. అరుపులు విని చుట్టుపక్కల ప్రజలు గుమిగూడగా భయంతో సమీపంలోగల పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయినట్లు స్థానికులు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న సీఐ సుధీర్‌కుమార్, ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, జిన్నారం ఎస్ఐ నాగలక్ష్మీలు ఘటన స్థలాన్నికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఏరియా హాస్పత్రికి తరలించారు. గుమ్మడిదల మండల చరిత్రలోనే జంట హత్య మొదటిది. ఈ విషయమై స్థానిక, మండల ప్రజలు భయాందోళన చెందుతూ మృతదేహాలను చూసి విచారం వ్యక్తం చేశారు.

## కలెక్టర్‌పై దాడికి నల్లబ్యాడ్జిలతో నిరసన

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త:** వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడికి నిరసనగా రామాయంపేట మున్సిపల్ అధికారులు మధాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దేవేందర్ మాట్లాడుతూ తెలం గాణ ఉద్యోగ జేఏసీ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్‌పై దాడి చేసిన దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని అన్నారు.



విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న దేవేందర్‌ముదిరాజ్

## నేటి బాలలే రేపటి పౌరులు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్‌ముదిరాజ్

**కొత్తూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :** చిన్న పిల్లల కల్మషం లేని మనసు అంటే నెహ్రూ ఎంతో ఇష్టమని, వీలున్నప్పుడల్లా ఆయన పిల్లలతో సమయం గడపడానికి ఇష్టపడేవారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్‌ముదిరాజ్ కొనియాడారు. గురువారం కొత్తూర్ పురపాలికలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా శ్రీవెంకటరమణ స్కూల్‌లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. హాయ్ హోంలో స్కూల్ డైరెక్టర్ వీరమోని దేవేందర్‌ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... శ్రీవెంకటరమణ స్కూల్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులలో నూతనుత్తేజం నింపడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. నెహ్రూ భారత ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. పిల్లల కోసం ఏదైన చేయాలని, నిరంతరం తప్పిస్తూ ఉండేవారని ఈ క్రమంలోనే ప్రత్యేకంగా పిల్లల కోసం చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటిని ప్రారంభించారు. భారతదేశంలోని పిల్లల అభివృద్ధికి అలాగే సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన పుట్టిన రోజు నవంబర్ 14వ తేదిన బాలల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బివిరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :** లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొత్తూర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. నిరుపేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రవి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్‌ముదిరాజ్, అంబటి ప్రభాకర్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, లింగంనాయక్, తహసీల్దార్ రాంరెడ్డి, జ్ఞానేశ్వర్‌రావు, ఎంపీడీవో అరుందతి, పార్టీ నాయకులు ఉన్నారు.

## 16న దివ్యాంగుల ఆటల పోటీలు

### జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి

**వికారాబాద్,నవంబర్ 14, ప్రభాతవార్త:** మహిళ, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 16వ తేదీన ఉదయం 9 గంటలకు స్థానిక బ్లాక్ గ్రౌండ్ లో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా దివ్యాంగులకు నిర్వహించు ఆటల పోటీలు పరుగు పందెం, షార్ట్ పుట్, చెస్, క్యారమ్స్ మొదలైనవి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు, సమస్త దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా సంక్షేమ అధికారిని తెలిపారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 14 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మెదక్ జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న ఉన్నతాధికారులపై రైతుల పేరిట కొందరు దాడి చేయడం సిగ్గుచేటు అని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో వ్యక్తపరచాలి తప్ప రాళ్లతో, కర్రలతో దాడులు చేయడం సమంజసం కాదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టిఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, ట్రెస, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేందర్ గౌడ్, పద్మారావు, ఏవోలు యూనూస్, బలరాం పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB. NAGAR, HYDERABAD**
**IA.985 OF 2024**
**IN**
**O.S. NO. 556 OF 2024**

**BETWEEN:**
MR. GUNDA AKHIL KUMAR S/O. GUNDA AMARNATH
**.... PETITIONER/PLAINTIFF**
**VS.**
M/s. INTEGRATED HEALTH GROUP PRIVATE LIMITED AND OTHERS
**...RESPONDENTS/DEFENDANTS**

**NOTICE**

To,
1. M/S. INTEGRATED HEALTH GROUP PRIVATE LIMITED (CIN NO. U85110TG2016PTC103885)
2. NARRAVULA SAI SURYA TEJA, S/o. N SRINIVAS
3. PAVANKUMAR DONEPUDI S/o. DVPSR PRASAD
4. GOGINENI SUJATHA W/o.G VENKATA NARAYANA
5. VANUKURI MEENAKSHI

**NOTICE**

Please take notice that the above Interculory Application No.985/2024 In OS.556/2024 is filed by the Petitioner/Plaintiff before the Hon'ble II Additional District Judge, Ranga Reddy District, at L.B. Nagar, Hyderabad for seeking ad interim Injunction, restraining the Respondent No.1-5 /Defendants No.1 to 5 from selling, alienating, creating third party rights in respect of suit schedule property and restraining their henchmen, labours, or any other person or persons claiming through the respondent No.1 /Defendant No.1 from interfering the enjoyment and peaceful possession of the Petitioner/ plaintiff over the schedule property and pass orders directing Respondent No.1 and its representatives not to transfer the suit schedule property to any others and pass any such other order or orders which this Hon'ble court may deem fit and proper in the circumstances of the case and in the interest of justice.

**SUIT SCHEDULE PROPERTY**

All that the Plot No 6 admeasuring 452.07 Sq. Yds and Plot Nos. 7 admeasuring 433.43 Sq. Yds totally admeasuring 885.50 Sq. Yards in Survey No.101/అ (part), situated at KOKAPET VILLAGE, Gandipet Mandal, under Narsingi Municipality, Ranga Reddy District, and bounded as follows:

**BOUNDARIES FOR PLOT NO'S .6 AND 7: NORTH: ROAD; SOUTH: PLOT NO: 5; EAST: ROAD ; WEST: ROAD .**

The above said Intercultory Application No.985/2024 In OS.556/2024 is posted on 25.11.2024 for your appearance, Therefore You all are required to appear in person or through a duly appointed advocate / Legal Representative before the Hon'ble II Additional District Judge, Ranga Reddy District, at L.B.Nagar, Hyderabad on 25.11.2024 at 10:30, Failing which the Hon'ble Court shall proceed to decide the matter based on material available on record.

**// ISSUED UNDER ORDER OF THE HON'BLE COURT//**
**JURIS PRIME LAW SERVICES**
**VVSN. RAJU, PRAVEEN JAIN, VINESH KUMAR, BINDU MADALA**
**ADVOCATES**
**(M) 9666819981, 9100077509, 8978027733**

## రోడ్డు పక్కన దర్శనమిచ్చిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పత్రాలు

**మేడ్చల్, నవంబర్ 14. ప్రభాతవార్త :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పత్రాలు మేడ్చల్ సమీపంలోని రోడ్డు పక్కన దర్శమిచ్చాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపడుతున్నదని, ప్రైవేట్ వ్యక్తులు ఎవరూ సర్వే చేయడం లేదని, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మాత్రమే బాధ్యతయుతంగా సర్వే చేస్తున్నారని చెబుతున్నా ఇలా సర్వే చేపట్టే కాలీ పత్రాలు రోడ్డు పక్కన దర్శమివ్వడంలో ఆంతర్యమే మిటనే విషయం మేడ్చల్‌లో చర్చనీ యాంశంగా మారింది. మేడ్చల్ మున్సిపల్ శివారు సమీపంలోని 44వ జాతీయ రహదారి పక్కన గురువారం సాయంత్రం సమగ్ర కుటుంబ సర్వే ఖాలీ పత్రాలు పడి ఉన్నాయి. కుప్పగా ఉన్న ఆ పత్రాలు గాలికి కొట్టు కుని పోయి చెల్లా చెదురుగా ఎగిసి పడ్డాయి. సమా చారం తెలుసుకున్న మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి రాత్రికి అక్కడికి వెళ్లి సిబ్బంది సహాయంతో వాటిని సేకరించి అక్కడి నుండి తొలగించారు. కాగా ఈ పత్రాలు తమ మున్సిపాలిటీవి కావని, ఎవరు వేశారో తెలియదని రోడ్డు పక్కన ఉన్నందున వాటిని తొలగించామని మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు.

### సర్వే వివరాల గోప్యత ఎంత....

సర్వే పత్రాలే ఇలా రోడ్డు పక్కన కుప్పగా పడి ఉండటాన్ని చూసిన మేడ్చల్ ప్రాంత ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. పత్రాలే ఇలా పడవేస్తే, ప్రజల వద్ద నుంచి సేకరించిన సర్వే వివరాల గోప్యత ఎలా ఉంటుందోననే విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనతో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చి నట్లు కనపడుతున్నదని, ప్రభుత్వ పర్యవేక్షణ పెంచాల్సిన అవసరముందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్రాలు రోడ్డు పక్కన ఎలా వచ్చాయనేది అధికారులు గుర్తించాలని స్థానికులు కోరుతు న్నారు.

## నేటి నుండి మైసిగండి అమ్మవారి జాతర

**కడ్తాల్, నవంబరు 14, ప్రభాతవార్త:** పేదల ఇలవెల్పు, శక్తి స్వరూపిణిగా వెలుగొందుతూ ప్రసిద్ధి చెందిన కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారి జాతర, బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ రమావత్ శిరోలి వంతునాయక్, ఆలయ ఈఓ స్నేహలతలు తెలిపారు. 6రోజుల పాటు జరిగే ఉత్సవాల కోసం మైసిగండి మైసమ్మ ఆలయాన్ని విద్యుద్దీపాలు, పచ్చటి తోరణాలు, పుష్పాలతో అలంకరించనున్నారు. 15న కార్తీక పౌర్ణమి అమ్మవారికి క్షీరాభిషేకం, విశేష అలంకరణ, కుంభహారతి, 16న విశేషపూజ రాత్రికి పుష్పరథోత్సవం, 17న అమ్మవారికి రథోత్సవం, 18న చండీ హోమము విశేష పూజ, అమ్మవారికి బండ్లతిప్పుట, బోనాలు, 19న చండీ హోమం, విశేషపూజలు కార్తీక దీపోత్సవం, 20న చండీ హోమము, పూర్ణాహుతి, అమ్మవారికి వివిధ కూరగాయలతో అలంకరణ వంటి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో భక్తులకు ఆలయంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



ప్లేట్లు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్

**కడ్తాల్, నవంబరు 14, ప్రభాత వార్త :** కడ్తాల్ మండల సమీపంలో ఉన్న కస్తూరిబా రెసిడెన్షియల్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది బాలికలకు స్టీల్ ప్లేట్లను ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ స్థానికనాయకులతో కలిసి ప్రధానోపాధ్యాయులు అనిత ఉపాధ్యాయుల సమక్షంలోబాలికలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటిపౌరులు కావాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిష్యత్తునుఉన్నతస్థానంలో నిలవాలని వారన్నారు. అనంతరం సరదాగా విద్యార్థులతో కాసేపు వారి సాధకబాధకాలను పంచుకున్నారు. విద్యార్థుల ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తీర్చడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఉందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపిపి బావండ్ల పల్లి ఆనంద్, మాజీసర్పంచ్ గూడురులక్ష్మీనరసింహారెడ్డి, పాఠశాల ఎస్ఓ అనిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, డైరెక్టర్ సేవ్య నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, ఎఎంసి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు మంగళపల్లి నరసింహ లక్ష్మణాచారి పాండు రామచంద్రయ్యవెంకటేష్‌శ్రీకంత్‌శ్రీనురాజు జగన్‌నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం


నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

**తలకొండపల్లి, నవంబరు14 ప్రభాతవార్త:** తలకొండపల్లిమండలం వెల్జాల్ గ్రామహైస్కూల్‌లో ఘనంగాబాలలదినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జాతీయ స్థాయి క్రీడలో గెలు పొందిన స్పందన, రాష్ట్ర స్థాయిక్రీడలో భవాని, తేజస్విని క్రీడా కారులనుసన్మానించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్‌మూజీబూర్‌రహేమాన్, మాజీవారుసభ్యుడు విజయ్‌కుమార్, గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడుశ్రీకాంత్‌యాదవ్, శీను పాఠశాల ఉపాధ్యా యులు బీలీనసీం సుల్తాన, కేశవులు, దేవి, కల్పనపూర్ణిమ, ఆదర్శ రావు, శేఖర్, శోభ, బాలకృష్ణ, ఆసియా, చంద్రకళ, పరమేష్ శిదీలు పాల్గొన్నారు.

## తిరుమణి రాంచంద్రమ్మకు నివాళులు

**తలకొండపల్లి, నవంబరు 14ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగల్ విండో మాజీ డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్యగౌడ్ గారి తల్లి తిరుమణి రాంచంద్రమ్మ గారురాత్రిచనిపోవడం జరిగింది ఇట్టి విషయం స్థానికకాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకురి ప్రభాకర్‌రెడ్డి గారు, సింగల్ విండోచైర్మన్‌గట్ల కేశవరెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహాని పూలమాలలు నివాళులర్పించి కుటుంబసభ్యులు ఓదార్చడం జరిగింది. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ మల్లికేడి అంబాజీ, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్లు, బినర్సి ంలు, ఎం.ఏ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షు లు ఎం.డి. ఆరిఫ్ సీనియర్ నాయకులు సి.వెంకట్‌రెడ్డి ఏ.వెంకట్ రెడ్డి, పి.దశరథం, ఏ రవీందర్ గౌడ్, సిలింగం యాదవ్, ఎండీ యూసుఫ్, టి శ్రీనివాస్ గౌడ్, ఎల్ మల్లేష్, వద్దే రాజు, ఎస్ శ్రీను, యువనాయకులు పులిజాల విష్ణు, చింతకాయల లక్ష్మణ్, విపాండు, వి. వెంకటయ్య, టితిరుపతయ్యగౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

## ఇంటర్‌నెట్ సేవలుప్రారంభం



ప్రారంభమైన మండల కేంద్రంలోని మీసేవ కార్యకలాపాలు

**దుద్యాల్, నవంబరు 14, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో కలెక్టర్, అధికారులపై దాడి జరిగిన రోజు నుండి దుద్యాల్, బొంరాస్ పేట్, దౌల్తాబాద్, కొడంగల్ మండలాలలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం వల్ల ఆన్లైన్ సేవలు, లావాదేవీలు నిలిచిపోయి ప్రజలు అవస్థలు పడ్డారు. ఫోన్ పే, గూగుల్ పేవంటి ఆన్లైన్ ట్రాన్స్ఫర్ సర్వీసులు నిలిచిపోయి సాధారణ ప్రజానీకానికి, చిరు వ్యాపారులకు అంతరాయం కలిగింది. మినీ బ్యాంకులు పనిచేయక ఖాతాల నుండి డబ్బులు విత్ డ్రా చేయలేక జనాలు అవస్థలు పడ్డారు. బుధవారం ఉదయం నుండి ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఆన్లైన్ సేవలు తిరిగి యధావిధిగా అందుబాటులోకి వచ్చాయి. దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామం ఘటనతో దుద్యాల్, బొంరాస్ పేట్, దౌల్తాబాద్, కొడంగల్ మండలాలలో ఇంటర్నెట్ సేవల ు నిలిపివేశారు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం వల్ల సాధారణ ప్రజానీకానికి వ్యాపారస్తులకు మరియు విద్యార్థులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోటి బండ తండాకు చెందిన పూజ అనే విద్యార్థిని ఇంటర్నెట్ నిలిపివేయడంవల్ల మూడురోజులుగా ఆన్లైన్‌తరగతులు వినలేకపోయానని ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# యాదవ సదర్‌ను రాజకీయం చేయొద్దు

షాద్‌నగర్ నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 :** షాద్‌నగర్ పట్టణంలో ఈనెల 10న జరిగిన యాదవ సదర్ సమ్మేళనంలో జరిగిన లాఠీచార్జికి ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని నియోజకవర్గ యాదవసంఘం నాయకులు స్పష్టం చేశారు. ఏపార్టీకి సంబంధం లేకుండా యాదవులంతా ఒక్కటై సదర్‌ను జరుపుకున్నామని, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా అబ్బురపరిచే విన్యాసాలతో, దున్నపోతుల సయ్యాటలతోసాగిందని, కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపీ డి.కె.అరుణ, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిలతో పాటు యాదవ ప్రముఖులు పాల్గొని యాదవ ుల ఐక్యతను చాటి చెప్పారన్నారు. కానీఇద్దరు యువకుల మధ్య జరిగిన చిన్న సంఘటన వలన పోలీసులు లాఠీచార్జీ చేశారని, అంతేకానీ ఏ రాజకీయ పార్టీకి ఈ ఘటనకు సంబంధం లేదని వారు తేల్చి చెప్పారు. కొందరు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఈ పార్టీ వారు, ఆ పార్టీ వారని మా మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి దుశ్చర్యలు ఇకపై చేయకూడదని వారు కోరారు. రాబోయే రోజుల్లో కూడా యాదవులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగుతామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎల్లనమోని యాదయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ దారమోని బక్కన్నయాదవ్, గున్నభీమయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి నడికుడ రఘునాథ్ యాదవ్, దంగు శ్రీని వాస్ యాదవ్, తాలుకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, సదర్ కమిటీ అధ్యక్షుడు నడికుడ యాదగిరి యాదవ్, పట్టణ అధ్యక్షుడు నక్క బాల్‌రాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, బాలమోని మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, దొంద్ర ప్రవీణ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నడికుడ అశోక్ యాదవ్, చీపిరి పరశురాములు యాదవ్, అనిల్ యాదవ్, లింగం యాదవ్ పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కసిరెడ్డినారాయణరెడ్డిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో భాగంగా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం నాడు పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల నుంచి వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అధిక రేటును కల్పిస్తుందని తెలిపారు అదేవిధంగా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కల్పిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకోవాలని దళారుల మోసాలకు మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చే ఒట్లలో తేమశాతం తక్కువగా ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఎమ్మార్వో నాగార్జున, మండల వ్యవసాయ అధికారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దోమ మోహన్ రెడ్డి ,అంజయ్య గుప్తా, శ్యామ్ సుందర్ రెడ్డి, నయుం, యాట నరసింహ, కాకి కృష్ణ, అజీమ్, నాయకులు పాల్గొన్నారు.


చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ హెచ్చరిక

**చేవెళ్ళ, నవంబరు 14, ప్రభాతవార్త :** చేవెళ్ల పరిసర ప్రాంతాల్లో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ హెచ్చరించారు. గురువారం చేవెళ్ల చౌరస్తాలో ట్రాఫిక్‌పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఆర్ఐగణేస్‌తో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. నంబర్‌ప్లేట్‌లేని వాహనాలను, మైనర్‌లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిని స్పషల్ డ్రైవ్‌లో గుర్తించి కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, ఆటోలో డ్రైవర్ పక్కన ప్రయాణికులను కుర్చోపెట్టుకోవడం నెరమన్నారు. ఆటోలో కచ్చితంగా డ్రైవింగ్‌లైసెన్స్, ఇన్స్‌రెన్స్‌లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబందనలు పాటించాలని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడుపరాదని, త్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్‌లు డ్రైవింగ్ చేయడం నెరమన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించకుంటేచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చేవెళ్ల పోలీస్ స్టేషన్ డిఐ రమేష్‌నాయుడు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.


చేవెళ్ల చౌరస్తాలో స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా ఆటోలను తనిఖీ చేస్తున్న చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఆర్ఐ గణేష్‌లు

## అంతర్జాతీయ సహకార వారోత్సవాలు


జెండా ు ఆవిష్కరించిన పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

**కుల్కచర్ల, నవంబరు 14, ప్రభాతవార్త :** కుల్కచర్ల సహకార సంఘాన్ని అన్ని విధాలఅభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కనకం మొగులయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో అంతర్జాతీయ సహకార సంఘంవారోత్సవాల్లో భాగంగా సహ కార సంఘం ఆవరణలోడిసిఓ నాగలింగాచారితో పాటు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంతో పోలిస్తేసహ కార్మి సంఘం లావాదేవీలువిపరీతంగాపెరిగాయని రైతులు వ్యాపారస్తుల రుణాలను సకాలంలో అందించి వారి మన్ననలు పొందిందని అన్నారు. అనంతరం పిఎసిఎస్ డైరెక్టర్లతో కలిసి సహకార సంఘంగీతాన్ని ఆలపించారు. పిఎసిఎస్ డైరెక్టర్లు కటికె నర్సింలు, కొండయ్య, భీమయ్య, తుప్పలు రత్నమ్మ సీఈవో బక్కారెడ్డి కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి. ఎస్ ఆంజనేయులు జోగు వెంకటయ్య, గోపాల్ యాదయ్య సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి

**తాండూరు టౌన్ నవంబరు14, ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ పేదప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని సామాజికవేత్త దొరిశెట్టి సత్యమూర్తి అన్నారు. గురువారం తాండూర్ పట్టణంలోని వాల్మీకినగర్‌లోదీపావళిపండుగను పుర స్కరించుకొని ట్రావెలింగ్ బ్యాగులు, మిఠాయిలను పంపిణీ చేశారు. దీపావలి పండుగ సందర్భంగా బ్యాగులను, మిఠాయిలను దొరిశెట్టి సత్యమూర్తి పంపిణీ చేయడం పట్ల వాల్మీకి నగర్ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి సభ్యత్వ నమోదు పండుగలా చేపట్టాలి

**ఇబ్రహీంపట్నం, నవంబరు 14, ప్రభాతవార్త :** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగలా చేపట్టాలని మంచాల మండల సభ్యత్వ నమోదు ఇన్చార్జి మరిపల్లి అంజయ్యయాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. గురువారం మంచాల మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన మంచాల మండల సభ్యత్వ నమోదు ఇన్చార్జి మరిపల్లి అంజయ్య యాదవ్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోమోదీహయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీలో చేరేలా కృషి చేయాలన్నారు. యువత మోదీని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పనిచేయాలన్నారురాష్ట్రనాయకులు వింజ మూరు వెంకటరెడ్డి, దన్నేభాషయ్య, మారగోని శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ కొంగర జనార్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నూకంరాజు, గడ్డం రాజేందర్ రెడ్డి, మండల సభ్యత్వాలు కన్వీనర్ బండి రాజు గౌడ్, కో కన్వీనర్‌లు, చివరాల పాండు లున్నారు.

## కుల గణనను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

మాజీ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు14 :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్రసామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఫరూఖ్‌నగర్ మాజీ జడ్పీటీసీ పి.వెంకట్ రాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మధురాపూర్ గ్రామంలో చేపట్టిన సర్వేను మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్ తదితరులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కులగణన చేస్తున్న సిబ్బందితో, ప్రజలతోవారు మాట్లాడారు. అనంతరం వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంచేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగ స్వాములు కావాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయంకోసం రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## దేశాభివృద్ధిలో చాచా నెహ్రూ పాత్ర కీలకం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,


కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 :** స్వాతంత్ర్య పోరాటంతో పాటు భారతదేశ అభివృద్ధిలో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర ఎంతో ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ 135వ జయంతిని పురస్కరించుకొని గురువారంపట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ కబందాల నుండి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో గాంధీ తర్వాత అంతటి పోరాటం చేసిన వ్యక్తి నెహ్రూ అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రపంచ దేశాల మాదిరిగా అభివృద్ధి చెందేందుకు పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని కొనియాడారు. నేడు భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి పంచవర్ష ప్రణాళికలు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు.

## యాచారం మండలంలో కుటుంబ సర్వే

**యాచారం, నవంబరు 14, ప్రభాతవార్త:** యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్ ఆధ్వర్యంలో కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఉదయం7 గంటల నుంచి 9 గంటల వరకు సర్వే నిర్వహించి, ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పాఠశాలల బోధనలు చేపట్టి, రెండు గంటల నుంచి రాత్రి 9 గంటలవరకు ఇంటింటా తిరిగిసమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సర్వే కాలంలో సమయం పాలన పాటిస్తూ విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సర్వేకు ప్రజలు బాధ్యతగా స్పందిస్తున్నట్లు తెలిపారు.

## మండల వ్యవసాయ అధికారిగా సూర్యప్రకాష్


గట్టేపల్లి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎఓ సూర్యప్రకాష్

**ధారూర్, నవంబరు 14, ప్రభాత వార్త:** మండల వ్యవసాయ అధికారిగా సూర్య ప్రకాష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన బషీరాబాద్ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, మండల పరిధిలోని గట్టేపల్లి కొనుగోలు కేంద్రాన్ని, నాగసమందర్ గ్రామశివారులో ఉన్న సాయిబాబాఆగ్రోకాటన్‌మిల్లు పరిశీలించారు. సెంటర్ ఇన్చార్జిలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు. ఆయనతోపాటు ఏఈఓ సంజీవ రాథోడ్, సంతోష్, సెంటర్ ఇన్చార్జ్ రవికుమార్ రైతులు ఉన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**వికారాబాద్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త:** వికారాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలు, సూచనలు తెలుసుకోవడానికి శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. 15న ఉదయం 11 గంటల నుంచి 12గంటలవరకు ఈకార్యక్రమం కొనసాగుతుందన్నారు. పురపాలిక ప్రజలు, నియోజకవర్గంలోని గ్రామాల వాసులు, ప్రయాణికులు ఈ అవకాశానివినియోగించుకోవాలని, సమస్యలు ఏమైనా ఉంటే 9959 226252 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

## మేడ్చల్ డిపోలో..

**మేడ్చల్, నవంబరు14. ప్రభాతవార్త :** ఆర్టీసీప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారం కోసం నేడు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ బస్ డిపో మేనేజర్ సుధాకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు కల్పించాలనేఉద్దేశ్యంతోఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం నేడు మధ్యాహ్నం 3గంటల నుండి 4గంటల వరకు మేడ్చల్ డిపోలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 9959225152 నంబర్‌కు ఫోన్‌చేసి సమస్యలతో పాటు ఇతరత్రా అంశాలపై మెరుగైన సూచనలు ఇవ్వాలని డీఎం కోరారు.

## బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**తలకొండపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్‌లో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్‌రెడ్డిని వెల్జాల్ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సింగల్ విండో డైరెక్టర్ బి. రాజ వర్ధన్‌రెడ్డి, బిశశిధర్‌రెడ్డి, సిమ్మారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, బి. రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి అండగా పల్లె బ్రదర్స్


కుటుంబ సభ్యులకు పుస్తె, మెట్టెలు అందజేస్తున్న దృశ్యం

**కేశంపేట, నవంబరు 13 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోలే పోగు లక్ష్మమ్మ బలరాం కూతురు వివాహం నిశ్చయం కాగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గ్రహించిన పల్లె ఆనంద్ కుమార్ బాలిశ్వర్‌ల ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజు, దూరం శ్రీనివాస్ బుర్రిమహేష్ గౌడ్‌లు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు బుధవారం పుస్తె మెట్టలను బహూకరించారు. పుస్తె మెట్టలు బహుకరించి ఆడబిడ్డ పెళ్లికి అన్నలా సహాయాన్ని అందించి నందుకు పల్లె బ్రదర్స్‌కు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులపై దాడి అమానుషం


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ జేఏసీ, టీఎన్జీవోస్ నేతలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14 :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తదితరులపై జరిగిన దాడిని షాద్‌నగర్ తాలుకా ఉద్యోగ జేఏసీ, టీఎన్జీవోస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల రెవెన్యూ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ పార్థసారథికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ ఘటన పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నిందితులపై చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. రెవెన్యూ సిబ్బందిపై దాడులను అరికట్టాలని వినతిపత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తాలుకా టీఎన్జీవోస్ ప్రచార కార్యదర్శి శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది వేణుమాధవ్, సూర్యప్రకాష్, రమేష్, నరేష్, రామచందర్, నరసింహ్మా, శ్రీను, జ్యోతి, రాజు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**ఇబ్రహీంపట్నం, నవంబరు 14, ప్రభాతవార్త :** ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటలవరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర వ్వహిస్తున్నామని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకటనరసప్ప తెలిపారు. ప్రయాణికులు తమ సూచనలు, సలహాలు తెలియజేయడానికి 738 2924900కు ఫోన్ చేయవచ్చని సూచించారు. ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ఉత్తమమని ఆయన చెప్పారు.

## రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

కమిషనర్‌ను సన్మానించిన కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 14:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్‌నగర్ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రామగుండంపోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్ కమిషనర్ శ్రీనివాస్‌కు స్వాగతంపలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని అర్చకులువేదమంత్రాలతోపూజలునిర్వహించారు. కమిషనర్‌ను శాలువాతో సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రత్యేకత, విశిష్టతల కారణంగాఆలయాన్నిసందర్శించిస్వామినిదర్శించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న స్థానిక మాజీఎమ్మెల్యే బక్కని నర్సింహులుతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు.